నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్
సోమవారం
04, ఆగస్టు,2025

# ఆత్మీయభరోసా మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని పొలంలో సీపీఐ నిరసన

**మిర్యాలగూడ/దామరచర్ల, నవభూమి, ఆగస్టు 3:–** కేంద్ర ప్రభుత్వం ఒక వైపు నిత్యావసరాల ధరలు పెంచుకుంటూ పోతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలు అమలు చేయకపోవడం వల్ల పేదలు పేదలుగానే ఉంటున్నారని దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామ మహిళ రైతు కూలీలతో కలిసి కేంద్ర ప్రభుత్వం నిత్యవసరాల దరలు తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేయాలని పొలంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో మతం పేరు చెప్పుకుని మూడోసారి అధికారంలో వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదులను పెంచి పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలోనే 80 శాతం పైన ఉన్న పేద బడుగు బలహీన వర్గాలను వారి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని సిపిఐ కార్యదర్శి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఏది ఏమైనా వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరాలని లేని పక్షంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను సమీకరించి భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడ్తామని ఉదయ్ కుమార్ హెచ్చరించారు. ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేసి పేదల ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధనావత్ బుజ్జి లలిత మంగ్లీ జూబ్లీ తమిళి రాణి సుధా సావిత్రి నాగమ్మ రాములమ్మ నాగమణి మమత ఉన్నారు.



# అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించాలి

### ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షుడు సోమయ్య




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 31:–** అంగన్వాడీ టీచర్స్ ను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించాలని ఐఎన్టీయు జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య కోరారు. ఆదివారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు యుపిఎస్ లో ఇందిర ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్టీయుసి) మిర్యాలగూడ ఐసీడిఎస్ ప్రాజెక్టు యూనిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రేట్యూటీ చెల్లించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలో చేర్చుకుంటున్నారని అడ్డుకోవాలని సోమయ్య కోరారు. మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం టీచర్ కు రూ. 18,000లు గౌరవ వేతనం చెల్లించాలని ఐఎన్టీయుసి జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు ఎండి.మొయినుద్దీన్ కోరారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు రూ. 2లక్షలు, ఆయాకు లక్ష రూపాయలివ్వాలని, రిటైర్మెంట్ వయస్సు 65 నుండి 60కు తగ్గించాలని కోరారు. సర్వీస్ ఆధారంగా టీచర్లకు సూపెర్వైసర్ పదోన్నతి కల్పించాలని కోరారు. ఐఎన్టీయుసి చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పరికె వెంకటేశ్వర్లు, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలకంటి మల్లీశ్వరి, విజయ, నాగమణి, పద్మావతి, రాజేశ్వరి, గౌసియా, రేష్మ, లక్ష్మిబాయి, మాధవి సరళ, చంద్రకళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫ్రెండ్ షిప్ డే





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 3:–** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తో కలసి స్నేహితుల దినోత్సవ బ్యాండ్స్ కట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు కూడ ఎమ్మెల్యే కు ఫ్రెండ్ షిప్ బాండ్ కట్టారు. కార్యక్రమంలో బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, గిరిధర్, జలందర్రెడ్డి, షేక్ జవెద్, రుణాల్ రెడ్డి, ఎండి. మొయిజ్,రమేష్ నాయక్, చల్ల వెంకన్న, బంటు లక్ష్మీనారాయణ, పొదిల వెంకన్న, ఉబ్బపల్లి కాశయ్య, జి.జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.

# తులే కలాన్‌లో వైభవంగా బోనాల ఉత్సవాలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 03 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తూలేకలాన్ (పెత్తుల్ల) గ్రామంలో మహంకాళి పోచమ్మ బోనాలు ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తులను ధరించి ఆదివారం అమ్మవారికి బోనాలను సమర్పించడంతో పాటు ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. పోతరాజు ఆట పాటల మధ్య యువకులు కేరింతలు కొడుతూ అమ్మవారి ఆలయాలకు చేరుకుని బోనాలను సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యనిర్వాహక అధ్యక్షులు కోడూరి రమేష్, పెద్ద కుర్మా అచ్చన, మల్లేష్ షెలవోజు, కోడూరి అంజయ్య, పెద్ద గొల్ల ఎర్నగి యాదయ్య, గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి,ఆగస్టు 3,నవభూమిన్యూస్:–** కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని లిజీడిపల్లి గ్రామానికి సేవకుల బాలయ్యఅనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కల్వన కృష్ణయ్య మాజీ ఉప సర్పంచ్ కాజా,గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు %=% కృష్ణయ్య,ఏకంబరం,శేఖర్.శంకర్. రామస్వామి.సాదిక్.జంగయ్య గారు, తదితరులు పాల్గొన్నారు.



# కాటారంలో నూతన ' నృత్య శిక్షణాలయం ' ప్రారంభం

◆ ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య



**కాటారం,ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జక్కు నర్సింహులు కాలనీలో ఆదివారం రోజున కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య ల చేతుల మీదుగా ఏడికె డ్యాన్స్ అకాడమీ (నృత్య శిక్షణాలయం) ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య లు మాట్లాడుతూ..డ్యాన్స్ కలలో రాణిస్తే ఆరోగ్యంతో పాటు ఆదరాభిమానాలు అందుతాయని అన్నారు.నృత్యం చేయడం ద్వారా అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని,నృత్యం ద్వారా నిరంతరం శరీర కదలికలు మీ శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా,మానసిక శ్రేయస్సు కు కూడా చాలా మంచిదని తెలియజేసారు. డ్యాన్స్ తో జ్ఞాపకశక్తి పెరుగుతుందని,చిత్త వైకల్యం రాకుండా నిరోధించ గలదని,నృత్యం లాంటి వ్యాయామాలతో ప్రణాళిక మరియు నిర్వహణ వంటి అభిజ్ఞా నైపుణ్యాలు కూడా మెరుగు పడతాయని,కీళ్ల నొప్పులు రాకుండా నివారిస్తాయి అని,సంగీతంతో కూడిన భాగస్వామి నృత్యం ఒత్తిడిని తగ్గిస్తుందని పేర్కొన్నారు.నృత్య శిక్షణ ద్వారా సైక్లింగ్,జాగింగ్ లాగానే బరువు తగ్గించ డానికి సహాయ పడుతుందని,పెద్దల శారీరక పని తీరును మెరుగు పరుస్తోందని,శక్తి స్థాయిలను పెంచుతుందని అన్నారు.ఎంత వేగంగా నృత్యం చేస్తే మీ గుండె అంత వేగంగా కొట్టు కుంటుందని, ఇది బలమైన ,ఆరోగ్య కరమైన గుండెకు దారి తీస్తుందని అన్నారు.టాంగో నృత్యం ద్వారా వృద్ధుల్లో సమతుల్యతను మెరుగు పరుస్తోందని, అలాగే నృత్యకారులు అధిక స్థాయి ఆత్మ గౌరవం, ఎక్కువ ఆత్మ విశ్వాసాన్ని నివేదిస్తారని పేర్కొన్నారు.నృత్య శిక్షణ అన్ని వయసుల వారికి ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం డ్యాన్స్ మాస్టర్ రాకేష్ ను మరియు నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అయిత శకుంతల,భూపెల్లి రాజు,గురింగ బాపు,రాజు, లింగయ్య,మహేష్,సమ్మయ్య,బాల బాలికలు పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో.. హరి

◆ ప్రాణానికి పరిహారంతో ముడి? ◆ యువకుడి ప్రాణం ఖరీదు 15 లక్షలు? ◆ చర్యలకు ఉన్నతాధికారుల వెనుకంజ








**కల్వకుర్తి,ఆగస్టు 3,నవభూమిన్యూస్:** వైద్యం దైవదీనంగా మారింది. కాపాడమని వెళితే.. కింది స్థాయి సిబ్బందితో సేవలు అందిస్తూ.. తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తూ.. రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఎవరైనా నిక్కచ్చిగా నిలదీస్తే.. ఎంతో కొంత ముట్టజెప్పి పరిహారంతో ప్రాణానికి విలువ కడుతున్నారు. దీనికి నిదర్శనమే ఇటీవల కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకున్న సంఘటన.. వివరాల్లోకి వెళితే.. సరైన వైద్యం అందక మృతి చెందాడంటూ ఆసుపత్రి ముందు బంధువులు ఆందోళన చేపట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.కల్వకుర్తి పట్టణానికి చెందిన ఓ మైనారిటీ వ్యక్తి (45) శనివారం తెల్లవారుజామున ఛాతిలో నొప్పి అంటూ స్థానిక ప్రైవేట్(వెంకటరమణ)ఆసుపత్రిలో చేరాడు.అనంతరం హాస్పిటల్ వైద్యులు అతనికి ఈసీజీ తీసి ప్రాబ్లం ఏమి లేదని మందులు ఇచ్చి పంపారు.సరియైన వైద్యం అందక ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి.ఇంటికెళ్ళి కొన్ని గంటలు గడిచాక మధ్య రాత్రిలో మళ్లీ ఛాతి నొప్పి రావడంతో గదిలో కుప్పకూలాడు. అదే క్రమంలో హుటాహుటిన అదే ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకురాగా ఆసుపత్రి వైద్యులు పరీక్ష చేశారు. అప్పటికే అతను మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య, 3 ఆడపిల్లలు ఉన్నట్లు సమాచారం.వైద్యులనిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి చెందాడని, ఈసీజీ తీసినప్పుడే సమస్య చెప్పి ఉంటే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లు వెళ్లే వాళ్ళమని వాపోయారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఇదంతా జరిగిందని మృతుడి కుటుంబ సభ్యులకు తెలయడంతో మాజీ కౌన్సిలర్లు మైనారిటీ నాయకులు,యువకులు ఆసుపత్రిని భారీగా మొహరించారు.విషయం తెలుసుకున్న హాస్పిటల్ యాజమాన్యం పోలీసులకు సమాచారాన్ని అందజేశారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునే లోపు మృతుని కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో ఆందోళన చేశారు.మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆసుపత్రిలో మృతుడి బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.దీంతో మొహరించారు.విషయం తెలుసుకున్న హాస్పిటల్ యాజమాన్యం పోలీసులకు సమాచారన్ని అందజేశారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునే లోపు మృతుని కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో ఆందోళన చేశారు.మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆసుపత్రిలో మృతుడి బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.అప్పటికే లోలోపల మృతుడి కుటుంబానికి ఆసరాగా 15 లక్షలు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలా కల్వకుర్తిలో ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు కొంతమంది ప్రజలఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్న కూడా వైద్యాధికారులు ఎందుకు పట్టించుకోవట్లేదు అనే విమర్శలు ప్రజల్లో వెలువెత్తుతున్నాయి.

ఇకనైనా డీఎంహెచ్వో కల్వకుర్తిలోని ప్రతి ఆసుపత్రిని తనిఖీ చేసి మెరుగైన వైద్యం అందించేలా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బంధాల కంటే గొప్పది స్నేహ బంధం

◆ మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు మద్ది నీరజ

◆ మండల కేంద్రంలో మహిళల స్నేహితుల దినోత్సవ సంబరాలు



**కాటారం,ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివారం రోజున కాటారం మండల ఆర్యవైశ్య మహిళలు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మహిళలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్రెండ్ షిప్ బ్యాండ్ ను కట్టుకున్నారు.స్నేహ బంధం గురించి ఒకరికొకరు మాట్లాడుకుంటూ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎన్ని అవాంతరాలు ఎదురైనా స్నేహ బంధాన్ని విడనాడ వద్దని నిర్ణయించుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ..జీవితంలో దేవుడు మనకు ఎన్నో బంధాలు ఇస్తాడు.కాని మనమే మనసుతో ఏర్పరచుకునే అత్యంత విలువైన బంధం స్నేహం అని, స్వార్థం లేని ప్రేమ,అండగా నిలిచే ఆసరా,ఆనందాన్ని పంచుకునే సహచర్యం ఇవన్నీ ఒక నిజమైన మిత్రుడి లక్షణాలు అని పేర్కొన్నారు. అలాంటి అపూర్వమైన అను బంధానికి ఘనత నివ్వాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం“ ఫ్రెండ్ షిప్ డే”గా జరుపుకుంటాం అన్నారు.స్నేహం అనేది వయసు తోనో, పరిస్థితుల తోనో ఏర్పడే సంబంధం కాదని,అది హృదయంతో ఏర్పడే అనుబంధం అని ఒకరి బాధను పంచుకునే,సంతోషాన్ని రెట్టింపు చేసే బంధం అని అన్నారు.చిన్న తనం నుండి ఎదిగే వరకు స్కూల్ బెంచ్ మీద పంచుకున్న టిఫిన్ నుంచి,జీవితం లోని తేడాలను పంచుకునే వరకు,ప్రతి దశలో కూడా స్నేహం మన పక్కన ఉంటుందని అన్నారు.కాబట్టి ఈ రోజు మిత్రుల జ్ఞాపకాలను ఆనందంగా గుర్తు చేసుకునే రోజని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మద్ది నీరజ,పవిత్రం నిర్మల,మద్ది శ్రీదేవి,అనంతుల అనిత,ఆయించ లహరి,మద్ది విజయలక్ష్మి,కలికోట కల్పన,దారం జ్యోతి,కముటాల రాధ,పల్లెపాటి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీరప్ప బోనాలు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 03:** పురపాలక కేంద్రంలో ఆదివారం పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి దేవాలయం బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బీరప్ప స్వామి, కామారతీదేవి కళ్యాణని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి బోనాల ఊరేగింపుని మహిళలు సుందరంగా అలంకరించిన కళాశాలతో ఒగ్గు కళాకారుల నృత్యాలతో నగర పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ సందర్భంగా బోనాల ఊరేగింపులో జిల్లా కాంగ్రెస్ నాయకుల తడక వెంకటేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పాల్గొని అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీరప్ప స్వామి దేవాలయం అధ్యక్షుడు జట్టరాజు, మాజీ కౌన్సిలర్ మూట రజిత రాజు, తంగెళ్ల మల్లేష్, తంగిళ్ళ బాలకృష్ణ, తంగెళ్ల సతీష్, కాలిని సత్తి, జట్ట విజయ్ ,తంగెళ్ల దశరథ, పాల్గొన్నారు



# మానవత్వం చాటుకున్న శివారెడ్డి

### రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరం: గార్లపాటి శివారెడ్డి



**పెన్‌పహాడ్ ప్రతినిధి ఆగస్ట్ 03 (నవభూమి):** దేశానికి వెన్నెముకలాంటి రైతు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని తన మానవత్వాన్ని చాటుకున్నారు జగదేవ పూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన మరో రైతు బునారి నరేందర్ అప్పుల పాలై ఇటీవల ఉరి వేసుకుని హాత్మహత్య చేసుకొని మృతి చెందగా అతనికి కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు కాగా మరో మారు మానవత్వాన్ని చాటుకున్న సూర్యాపేట జిల్లా పెన్ ఫహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు గార్లపాటి శివారెడ్డి తిగుల్ గ్రామానికి విచ్చేసి స్థానిక పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్యతో కలిసి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుమార్తె పేరున రూ. 20000వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యకు పాల్పడడం ఎంతో బాధాకరమని ఇలాంటి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఐలయ్య, యూత్ నాయకులు మహేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మనోజ్, నిఖిల్ రెడ్డి, లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి రవాణా పై కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**సిరిసిల్ల ఆగస్టు 3 నవభూమి బ్యూరో :** జిల్లాలో అక్రమ మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం లోని సతరాజ్ పల్లి గ్రామంలో అక్రమ మట్టి రవాణా చేస్తున్న మట్టి ట్రాక్టర్లను వేములవాడ ఇంచార్జి ఆర్డిఓ రాధా బాయి సీజ్ చేయడానికి కలెక్టర్ అభినందించారు.ఇందిరమ్మ ఇండ్లకు పని దినాలలో ప్రభుత్వం ఇసుక, మట్టి తరలించేందుకు అనుమతులు ఇచ్చిందని, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.అక్రమ మట్టి రవాణా జరుగుతుందని సమాచారంతో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించగా 4 ట్రాక్టర్లు, జేసిబి లు పారి పోయాయని వేములవాడ ఇంచార్జి ఆర్డిఓ రాధా బాయి తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లకు అని బ్యానర్ తో అక్రమంగా తరలిస్తున్న మట్టి ట్రాక్టర్ ను ఆర్డిఓ సీజ్ చేశారు.జిల్లాలో ఎవరు అక్రమ ఇసుక మట్టి రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**సిరిసిల్ల ఆగస్టు 3 నవభూమి బ్యూరో :** స్నేహితుల దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో పాత్రికేయ మిత్రులు స్నేహితులదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేక్ కట్ చేసి ఫ్రెండ్ షిప్ బ్యాడ్జి లు కట్టుకొని ఒకరి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్, సీనియర్ జూనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు

# చెట్టుతో స్నేహం చేస్తే సమాజానికి, భవిష్యత్ తరాలకు ఉపయోగం: మేకల మారుతి యాదవ్

**రామగిరి, ఆగస్టు 03 నవభూమి న్యూస్:** సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా సెంటినరీకాలనీ లో గౌడ సత్తయ్య సహకారంతో చెట్లు నాటడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఓ సీపీ టూ లో పనిచేసిన పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తయ్య ఇప్పటికె మార్కెట్ లో అనేక చెట్లు నాటడమే కాక గార్డ్ కూడా ఏర్పాటుచేసి రోజు తనే స్వయంగా నీళ్లు పోస్తూ వాటి రక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న సత్తన్న కి సింగరేణి యువ బలగం తరఫున అభినందనలు తెలుపుతూ జీవితంలో అత్యంత అందమైన సంబంధాలలో స్నేహం ఒకటి. ఎలాంటి రక్తసంబంధం లేకుండా ఒకరి కోసం ఒకరు అన్నట్టు జీవించేలా చేసేదే స్నేహబంధం అలాంటి స్నేహాన్ని చెట్టుతో చేయడం అంటే ఒకరికొకరు తోడుగా జీవించడం, పరస్పరం సహాయం చేసుకోవడం. చెట్టు మనకు నీడను, పండ్లను, గాలినీ ఇస్తుంది, మనం చెట్టును సంరక్షించాలి, అది పెరగడానికి సహాయం చేయాలి అలాగే చెట్ల ప్రాముఖ్యతను గుర్తించి, మనం ప్రతి ఒక్కరం చెట్లను నాటడం మరియు వాటిని సంరక్షించడం ద్వారా మన పర్యావరణాన్ని కాపాడుకోవాలి. మనం ఒక చిన్న చెట్టును నాటినప్పటికీ, అది మన సమాజానికి మరియు భవిష్యత్ తరాల వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బుడిగే క్రాంతి, గౌడ సత్తయ్య, కోమకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కల్వచర్ల గ్రామంలోని ప్రధాన రహదారిని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ మంత్రి



**రామగిరి, ఆగస్టు 03 నవభూమి న్యూస్:**కల్వచర్ల గ్రామంలోని ప్రధాన రహదారి ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు కి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కల్వచర్ల సంతాన వేణుగోపాలస్వామి చిత్రపటాన్ని ఐఎన్టియుసి సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్ మరియు యాదవ సంఘం సభ్యులు అందజేయడం జరిగింది.అలాగే ప్రశాంత్ నగర్,కృష్ణ నగర్ వరకు గ్రామం నుండి రోడ్ వేయాలని ,కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ లు, నూతన రోడ్ కి ఇరువైపుల నూతన కరెంట్ స్తంభాలను వేయాలని, డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని మాజీ జడ్పీటీసీ గంటవెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో కోరగా సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలకు పరిష్కారం చేపడతామని తెలిపారు.అలాగే గ్రామ అభివృద్ధికి ఆలోచన చేసి తమ నిర్మాణాలను తొలగించిన ప్రజలకు కృతజ్ఞతలు,మంత్రి ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణ పనులను దాదాపు 80రోజులు ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ రోడ్ నిర్మాణం పూర్తిచేయడంలో కీలక పాత్ర పోషించిన మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి కి గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బీమ్ భరత్





**చేవెళ్ల, ఆగస్టు 03, నవభూమి :** ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ అన్నారు. షాబాద్ మండలం నాగర్ గూడలో శ్రీ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రయివేట్ వైద్యశాలలు నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. గ్రామాలలో అధికంగా ఉన్నది పేదప్రజలే కాబట్టి అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పా టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి , సేవలాల్ చేవెళ్ళ అసెంబ్లీ ప్రెసిడెంట్ తొంట రామ్ చందర్, బందయ్య, చలం పంతులు, బాస నరసింహులు, కృష్ణ, తల మాణిక్యం గౌడ్, బాల్రాజ్ ఈదుల సుధాకర్ గౌడ్, బందయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ గ్రూప్ ఆద్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు





**కాటారం, ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమీపాన గల చిల్డ్రన్ పార్క్ లో ఆదివారం రోజున ఉదయం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా వాకర్స్ గ్రూప్ ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ మరియు స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కొట్టే సతీష్ ల అధ్యక్షతన కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ..మనిషి జీవితంలో మనిషికి కావాల్సింది ఆస్తులు,అంతస్తు లు కావని,కష్టాల్లో,బాధల్లో మిత్రమా నీకు నేను ఉన్నాను అనే మాట ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు.ఎప్పటికీ నిన్ను వదలక నీ నీడలా నీతోనే ఉంటానని ధైర్యం చెప్పి బరోసా ఇచ్చే ప్రియ స్నేహితులు ఒకరు ఉంటే చాలని,ఈ లోకానికి సాటి చెప్పేది స్నేహం ఒకటే అని పేర్కొన్నారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు పంపిణీ చేస్తూ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపు కున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రైస్ మిల్ మేనేజింగ్ పార్టనర్ కముటాల రవీందర్,అడ్వకేట్ ఆకుల రాములు,కట్ల రవి,పున్నం సుమన్,కడారి విక్రమ్,మానేం రాజబాబు,పున్నం మహేష్, పైడాకుల మహేష్,గోనె మహేష్,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీధర్ కుమార్తె గత కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లో చికిత్స చేయించుకొని అనంతరం ఇంటికి తిరిగి వచ్చారు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం రోజున ధన్వాడ లోని వారి స్వగృహానికి చేరుకుని చిన్నారిని పరామర్శించి,కుటుంబ సభ్యులను చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యలపై ఉద్యమించాలి,,,

# ప్రజా సంఘాల నాయకులు

◆ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి





**వీపనగండ్ల, ఆగస్టు 4 నవభూమి:**ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలో కామ్రేడ్ నరసింహ భవన్ దగ్గర జనరల్ బాడీ సమావేశం సిఐటియు మండల కో కన్వీనర్ ఆశన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. బాల్ రెడ్డి,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, జెవివి రాష్ట్ర సహాయ కార్యదర్శి జితేందర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడుతూ,,, వీపనగండ్ల గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ప్రజల దగ్గరికి వెళ్లి సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఆందోళనలో పోరాటాలు నిర్వహించాలనిపిలుపునిచ్చారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. నేటికీ కనిపించడంలో వైఫల్యం చెందిందన్నారు.రైతులకు కనీస మద్దతు ధరలు చట్టం చేస్తామని చెప్పిన నేటికి అమలు కాలేదు,ఉద్యోగస్తులకు పదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వడంలో వైపల్యం చెందుతుంది.ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచి కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలనిపిలుపునిచ్చారు.మహిళలకు సమాన హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని వారి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో, యుటిఎఫ్ పానగల్ మండల ప్రధాన కార్యదర్శి డి రాముడు,ప్రజా సంఘాల నాయకులుచిన్నరాములు,మురళి,ఈశ్వర్, సిహెచ్.వెంకటయ్య,వెంకటేశ్వర్లుగౌడ్,సూర్యనారాయణ,రామకృష్ణ,లక్ష్మణ్, నవీన్, రాముడురామన్ గౌడ్,జానీ, శరత్, రేణుక, మంజుల, మాధవి,శ్రీనివాసులు,ప్రభు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### నూతన రేషన్ కార్డుల పంపిణీతో

# పేద ప్రజల కుటుంబాలలో సంతోషం



**నేరేడుచర్ల ఆగస్టు 03 నవభూమిప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు పంపిణీతో పేద ప్రజల కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతుందని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి గారు అన్నారు ఆదివారం నేరేడుచర్ల మండలం దాసారం ముకుందాపురం సోమవారం బూర్గుల తండా గ్రామాలలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేసిన తదనంతరం నేరేడుచర్ల లోని 12వ వార్డులో గల 4015015 రేషన్ షాప్ లో నూతన రేషన్ కార్డులు మరియు కార్డులలో పేర్లు ఎక్కించుకున్న వారి కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనటువంటి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి గారు హాజరై నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసేముందు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలు నుండి ఒక రేషన్ కార్డు కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వచ్చినటువంటి రెండు సంవత్సరాల లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజల అభివృద్ధికై నూతన రేషన్ కార్డులను ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు నూతన కార్డులు వచ్చినటువంటి లబ్ధిదారులు సెప్టెంబర్ ఒకటి నుంచి సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేరేచర్ల టౌన్ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి పాత నేరేడుచర్ల చెరువు చైర్మన్ యామిని వీరయ్య మాజీ సర్పంచులు ఆకారం వెంకటేశ్వర్లు చింతమల్ల సైదులు జంగిలి వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్లు షేక్ బాషా నాగయ్య కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం నాయకురాలు నక్క రమాదేవి మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ఎన్నిక



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 3:-** మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ ఆటో అడ్డా యూనియన్ ఏరియా హాస్పిటల్ ఆటో డ్రైవర్లు, ఓనర్లు, బిఆర్టియు మిర్యాలగూడ పట్టణ కమిటీ వారి పర్యవేక్షణలో ఎన్నికలను నిర్వహించారు. తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, సారధ్యంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ పర్వేస్, మిర్యాలగూడ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ చోటు, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అఖిల్, హౌసింగ్ బోర్డ్ ఇన్చార్జ్ బంటు శేఖర్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ మహమూద్ సమక్షంలో మిర్యాలగూడ ప్రాంతీయ వైద్యశాల ఆటో అడ్డ ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థులు మాజీ అధ్యక్షుడు ఇరిగి కృష్ణ డి.చందు నాయక్ మధ్యన ఎన్నికలను నిర్వహించారు. ఇట్టి ఎన్నికలలో మొత్తం 33 ఓట్లకు గాను 13 ఓట్లు ఇరిగి కృష్ణ కి 20 ఓట్లు డి చందు కి రాగా ఏడు ఓట్ల మెజార్టీతో డి చందు, నూతన అధ్యక్షునిగా నియమించారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మొహమ్మద్ సోహెల్ , ఉపాధ్యక్షులుగా ఇరిగి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఏం సైదా, సహ కార్యదర్శిగా ఎల్ పెంటయ్య, కోశాధికారిగా మొహమ్మద్ హలీం, కార్యవర్గ సభ్యులుగా ఎన్ శ్రీను, లక్ష్మయ్య, రమేష్, రఫీ, నాగ నూతన కమిటీని నియమించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాజర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ పాటించవలసిన నియమ నిబంధనలు గురించి నూతన కమిటీకి అవగాహన కల్పిస్తూ, డ్రైవర్ గుర్తింపు వేసుకునే యూనిఫామ్ ఖాకి చొక్కాను ధరించినప్పుడే గుర్తింపు ఉంటుంది కావున ప్రతి ఒక్కరు ఖాకిచొక్క ధరించాలి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, మరియు బండి కాగితాలన్నీ ఫోర్సులో ఉంచుకోవాలి, రోడ్డుపైన రహదారుల వెంట మనకు నిర్మించినటువంటి మార్జిన్లోనే ఆటోలను నిలపాలి, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అటు ప్రజలకు ఇటు పోలీసు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్యాసింజర్ల పట్ల వినమ్రంగా ప్రవర్తించాలి అధిక చార్జీలు వసూలు చేయకూడదన్నారు. కమిటీ సభ్యులు నిర్ణయించిన చార్జీలను మాత్రమే తీసుకోవాలన్నారు. సమస్యలు వచ్చినప్పుడు కలిసికట్టుగా ఏకమై పోరాడి సమస్యను సమర్థవంతంగా సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. కమిటీ వారు ఎదుర్కో లేనటువంటి సమస్యలను పట్టణ, జిల్లా, రాష్ట్రస్థాయి దృష్టికి తీసుకువస్తే ఏ స్థాయిలోనైనా పోరాడి సమస్యను కచ్చితంగా పరిష్కరించి మీకు న్యాయం చేస్తామని వివరించారు.

### కాంట్రాక్టర్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు..

# కేసీఆర్‌పై మంత్రి వివేక్ ధ్వజం

**సిద్దిపేట జిల్లా నవభూమి:-** కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి హెచ్చరించారు. జస్టిస్ పీసీ గోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణలో సాగునీటి కోసమని రూ.36 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల నిర్మించామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమీషన్‌ల కోసమే ఈ ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ఆరోపించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు ఖర్చు చేశారని ఆక్షేపించారు. ఇప్పటివరకు కాళేశ్వరం నుంచి 70 టీఎంసీల పంపు చేసిన నీళ్లు కూడా వృథా అయ్యాయని విమర్శించారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గంలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి పాల్గొని మాట్లాడారు. కేవలం కాంట్రాక్టర్లను ధనికులను చేయడానికి మాత్రమే కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. మల్లన్నసాగర్‌కు ఎల్లంపల్లి నుంచి నీరు వస్తోందని.. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో నిర్మించామని గుర్తుచేశారు. గతంలో 15 లక్షల ఎకరాలకు ఎల్లంపల్లి నుంచి సాగు నీరు వచ్చేదని.. అలాంటి ఎల్లంపల్లి ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ ఫెయిల్ అయిందని మండిపడ్డారు. వంద మీటర్లు పంపింగ్ చేయాలంటే రూ.4 వేల కోట్లు అవసరని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం 'ఒక్క రేషన్ కార్డు ద్వారా ఎంతమంది ఏ ఏ స్కీములు తీసుకున్నారో తెలుస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించాం. కాంగ్రెస్‌ను ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. 10 వేల ఇళ్లు సిద్దిపేట జిల్లాకు అమలు అయ్యాయి. గజ్వేల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తాం. మా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మందికి 200 యూనిట్‌ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నాం, రూ. 12 వేల కోట్లతో సన్నబియ్యం ఇస్తున్నాం. రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ. 10 లక్షల వరకు పెంచాం. సుమారు రూ.9 వేల కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తాం. సిద్దిపేట జిల్లాలో రూ.36 కోట్లతో స్కూళ్ల మరమ్మతు చేశాం. సిద్దిపేట జిల్లాలో 3967 నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నాం. 88 వేల మంది రైతులకు సుమారు రూ.100 కోట్లు రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. సుమారు 41 వేల మందికి గ్యాస్ స్కీమ్ అమలు చేశాం' అని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు.

## విశాల హృదయంతో స్పందించిన సామాజిక సేవ యూత్ సభ్యులు



**మహాముత్తారం ఆగస్టు03 నవభూమి:** మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామపంచాయతీకి చెందిన గావిడి రాజక్క- శ్రీనివాస్ దంపతుల కూతురు (16) సంవత్సరాల నుండి వికలాంగురాలుగా బాధపడుతున్నది. ఈ విషయాన్ని నిమ్మగూడెం యూత్ సభ్యులు యామనపల్లి సామాజిక సేవ యూత్ కి సమాచారం అందించగా వెంటనే సామాజిక సేవ యూత్ సభ్యులు పాపకి ఒక వీల్ చైర్ అందించారు. అదేవిధంగా మానవత దృక్పథంతో కొంత ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. విశాల హృదయంతో స్పందించిన సామాజిక సేవ యూత్ అధ్యక్షులు రత్నం లక్ష్మణస్వామి, ఉపాధ్యక్షులు జనగాం రాజారాం, సభ్యులు రత్నం రఘు, జాడి తరుణ్, జాడి మంజునాథ్, రత్నం సిద్దు అంతర్గాం రామకృష్ణ, అంతర్గం లక్ష్మి రాజ్ లకు నిమ్మగూడెం యూత్ మరియు చిన్నారి కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**బాధిత కుటుంబానికి 10 లక్షల సీఎం సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి**



**కల్వకుర్తి,ఆగస్టు 3,నవభూమిన్యూస్:-**గత శివరాత్రి రోజు గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయం లోని కోనేరు లో ప్రమాద ఘటనలో మరణించిన పెరుమాళ్ళ ఓమేశ్ కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి నుండి 10,00,000/- (పది లక్షల రూపాయలు)కల్వకుర్తి ఎమ్మెల్యేకశిరెడ్డి నారాయణ రెడ్డి మంజూరు చేయించడంజరిగింది.సీఎం సహాయనిది చెక్కును ఒమేష్ కుటుంబ సభ్యులకు అందజేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో గుండాల దేవాలయ కమిటీ చైర్మన్ మల్లేపల్లి సందీప్ రెడ్డి,కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు మల్లేపల్లి పర్వత్ రెడ్డి,రాజేశ్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు అరుణ్ కొమ్ము అంజయ్య,కొమ్ము లింగమయ్య,వావిళ్ళ తిరుపతయ్య, ఆలయ అర్చకులు కృష్ణయ్య, నరహరి శర్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి




**మలహార్ రావు/మహాముత్తారం నవభూమి:-** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 5 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని కోరారు. ఆ జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని కనీసానికి నిత్యవసర సరుకులు కొనుక్కొని లేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీతాలు వచ్చేలా సహకరించాలని ప్రిన్సిపాల్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పక్కల రాజబాబు, కంప్యూటర్ ఆపరేటర్ రాజేంద్రప్రసాద్, ఆఫీస్ సబార్డినేటర్ కనుకుల చంద్రయ్య, వాచ్మెన్ వేల్పుల మధునయ్య లు పాల్గొన్నారు.

## డ్రగ్స్ అమ్మిన,సేవించిన చట్టరీత్యా నేరం

**సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్**

**పెన్‌పహాడ్, ప్రతినిధి ఆగస్టు 3(నవభూమి):** డ్రగ్స్ అమ్మినా సేవించిన వారిపైన చట్టరీత్యా చర్యలు తప్పవని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. జనరల్ తనిఖీల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన పెన్ పహాడ్ పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని అమ్మిన, సేవించిన చట్టరీత్యా నేరం అని ఎవరైనా అనుమానితులు కనిపిస్తే 100 కి డయల్ చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో వచ్చే ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు విద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు పెట్టినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం రికార్డు లు తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచడంలో పెన్ పహాడ్ ఎస్ఐ కాస్తల గోపికృష్ణ పనితీరును మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై కస్తాల గోపికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
సోమవారం
04 ఆగస్టు,2025

# కాంగ్రెస్ పార్టీవి 6 గ్యారంటీలు 66 మోసాలు- గన్నోజు బాబిదేవ్ ఎద్దేవా



**కల్వకుర్తి,ఆగస్టు 3,నవభూమిన్యూస్:-**కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు 6 గ్యారెంటీల హామీ ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత 66 మోసాలు చేసింది అన్నారు కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్.ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆఫీసు కల్వకుర్తిలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 6 గ్యారెంటీలు 420 హామీల పేరుతో తెలంగాణ ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఏ ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు చేయలేదు ప్రజల దృష్టి మరల్చడానికి రోజుకొక కొత్త సమస్యను సృష్టించి తాత్సరం చేస్తూ మొద్దు నిద్రలో ఈరాష్ట్రాన్ని పాలిస్తుందిప్రజలను మభ్యపెడుతున్న సంగతి ప్రజలు గమనించారుకాబట్టి త్వరలోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భూస్థాపితం తప్పదని అన్నారుకాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ఆరు గ్యారెంటీలను అమలు చేసేలా రాబోయే కాలంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని అందులో భాగంగామాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారిముఖ్యఅతిథిగాఈనెల 6వ తారీకు బుధవారం ఉదయం 10 గంటలకు పాలమూరు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుంచి అర్హులైన లబ్ధిదారులతో శివాజీ చౌక్ వరకు భారీ ర్యాలీ ఉంటుంది తదనంతరం బహిరంగ సభ ఉంటుంది కావున పట్టణ మరియు మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయగలరని కోరుతున్నాము అని తెలియజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ బండెల రామచంద్రారెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నీరు కంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, పెద్దారి విజయ్,చందు ముదిరాజ్, రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ సతీమణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



**చేవెళ్ల, ఆగస్టు 03 నవభూమి:** చేవెళ్లలో జరిగిన మహాగర్జన సభకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ,ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఇంటికి వెళ్లారు. ప్రవీణ్ సతీమణి కాడిగల్ల సోని జన్మదిన సందర్భంగా మందకృష్ణ మాదిగ ప్రవీణ్ ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మందకృష్ణ మాదిగ కు శాలువా పూలదండలతో సత్కరించారు. ఎమ్మార్పీఎస్ లో క్రియాశీలకంగా పని చేస్తున్న కాడిగల్ల ప్రవీణ్ కుమార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

### బిసి సంక్షేమ సంఘం నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ నవభూమి,** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20,000 కోట్లు కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోని బీసీలకు కూడా చట్టబద్ధమైన సబ్ ప్లాన్ తీసుకురావాలని, గత 4 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజుల బకాయిలను తక్షణమే చెల్లించాలని, ఫూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## మిర్యాలగూడలో వైద్య, విద్యాభివృద్ధిలో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 3:-** పేద ప్రజల ఆరోగ్యం, విద్య కోసం నియోజకవర్గంలో చేస్తున్న కృషికి తోడుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓజోన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సతీమణి మాధవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల కోసం మెరుగైన విద్య వైద్యం అందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని, తన కృషిలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు రైస్ మిల్లర్స్ పలువురు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించటం శుభసూచకం అన్నారు. శిబిరంలో రోగులకు జనరల్, ఆర్థో, న్యూరో, కార్డియాలజీ, ఆప్తమాలజీ, ఈసీజీ, టూడి ఈకో, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ భరత్ కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్ గుడే, న్యూరో సర్జన్ డాక్టర్ నిఖిల్ దేశ్ ముఖ్, ఆర్థోపెడిక్ డాక్టర్ కళ్యాణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డిలు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఓజోన్ హాస్పిటల్ డైరెక్టర్స్ మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్%శ్రీ% పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎండి.జానీ క్రికెటర్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.







## సంక్షేమం కోసం..

# రూ.లక్ష కోట్లు ఖర్చు



**కొల్లాపూర్, నవభూమి:-** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజల సంక్షేమం కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కొల్లాపూర్ పట్టణంలో సురభి కోట ముందు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ, అర్హులైన 4వేల మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల అందజేత, 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్ల హక్కు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్అలీ ఫరూఖీ, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.65.67 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బంగ్లా ముందు ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలు వారి సమస్యలను నాయకులకు స్వేచ్ఛగా చెప్పుకుంటున్నారని తెలిపారు. ప్రజల ఆలోచనలే మా పార్టీ ఎజెండాగా పని చేస్తున్నామని ఆయన తెలిపారు. రాయలసీమ ఎత్తిపోతల పై ప్రాంతంలో తెలంగాణ భూ భాగంలో ఒక డ్యామ్ కడితే పెద్ద ఎత్తున కృష్ణానీటిని తీసుకునే అవకాశం ఉన్నా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేయలేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వేగవంతం చేశామని తెలిపారు. పర్యాటక రంగంలో తెలంగాణ ప్రపంచాన్ని ఆకర్షించేలా మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. ఇప్పటి వరకు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించిన ఖర్చు రూ.6,680 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు మొదటి దశలో నిర్మించేందుకు రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.కొల్లాపూర్‌తో ప్రత్యేక అనుబంధం తమ సోదరుడు స్వర్గీయ మల్లు అనంత రాములు 1980లో నాగర్‌కర్నూల్ ఎంపీగా పోటీ చేసిన సమయంలో తాను విద్యార్థిగా ఉన్నానని తెలిపారు. ఆ సమయంలో తనను కొల్లాపూర్ ఇన్‌చార్జిగా నియమించారని, ఆనాడే తాను రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న 98 జీవో బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రతిపాదించిన గ్రామాలలో ఎస్‌బీఐ బ్యాంకుల పునరుద్ధరణకు కృషి చేస్తామన్నారు. పాలమూరు ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండగా కొల్లాపూర్ రాజకీయ జీవితం ప్రారంభించిన తాను డిప్యూటీ సీఎంగా ఉన్నానని తెలిపారు. కోన్ పూచ్‌తే.. కొల్లాపూర్ నుంచి సబ్‌పూచ్‌తే కొల్లాపూర్ స్థాయికి ఎదిగిందన్నారు. నిత్యం ప్రజల కోసమే ఆలోచన చేస్తున్న వ్యక్తి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నారని పిలిస్తే పలికే వ్యక్తిగా ఎంపీగా మల్లురవిని ఈ ప్రాంత ప్రజలు గెలిపించి చట్టసభలకు పంపించారని గుర్తు చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో అడ్వాన్స్‌డ్ ఐటీఐ కళాశాల ప్రారంభించేందుకు తగు నిర్ణయం తీసుకునేలా ప్రయత్నం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.వెల్టూరు, చిన్నమారూర్ మధ్య కృష్ణానదిపై డ్యాం నిర్మించాలి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోతిరెడ్డిపాడు కాల్వ ద్వారా కృష్ణా జలాలను ఇప్పటికే భారీగా తరలించుకుపోతున్నదని అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణతో మన ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరగనుందని, శ్రీశైలం రిజర్వాయర్‌లోని నీళ్లు , రెండు మూడు నెలల్లోనే ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత నీటి సమస్య తీరాలంటే వెల్టూరు, చిన్నమారూర్ మధ్య కృష్ణానదిపై ఒక డ్యాం నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒక ఎకరం కూడా ముంపు ముప్పు లేకుండా సుమారు 60 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని, మీ సహకారం కూడా కావాలని ఉప ముఖ్యమంత్రి ని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులకు 98 జీవో ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలల్సి ఉండే కానీ అది నెరవేరలేదని, వారికి కనీసం పంచాయతీ సెక్రటరీ లేదా లష్కర్ ఉద్యోగాలు ఇవ్వాలని, లేకపోతే ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో లైబ్రరీల అభివృద్ధికి కోటి రూపాయలు ఇస్తానని ప్రకటించిన ఎంపీ మల్లు రవికి ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. తెలంగాణ ఏర్పడకముందు రూ.75వేల కోట్ల అప్పు ఉంటే పదేండ్ల పాలనలో రూ.8 లక్షల కోట్ల అప్పు అయిందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందని, వాటన్నింటిని అమలు చేసి తీరుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆ తరువాత రైతులకు రూ.10 కోట్ల విలువైన విద్యుత్ సామాగ్రి , నియంత్రికలను పంపిణీ చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, రేషన్ కార్డులను అందజేశారు.అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి రూ.6,680 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని తద్వారా ప్రజలకు ఆర్టీసీతో పాటు ప్రభుత్వానికి లాభం చేకూరిందని తెలిపారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దయ్యాలకు ,భూతాలకు అవకాశం ఇవ్వొద్దని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం గద్వాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య, పిసిసి ఉపాధ్యక్షులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, వివిధ మండలాల మాజీ ప్రజాప్రతినిధులు అల్లాపూర్ మునిసిపల్ మాజీ కౌన్సిలర్లు సంబంధిత శాఖల అధికారులు, కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం సోమశిల తెలంగాణ టూరిజం గెస్ట్ హౌస్ వద్ద జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో పొరపాట్లకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రాత్రి సోమశిల గ్రామంలో మృగవాని కాటేజీలలో ఉప ముఖ్య మత్రిర బస చేసి ఆదివారం ఉదయం రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం కానున్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే

# ప్రభుత్వంతో పోరాడుతాం



**కల్వకుర్తి, నవభూమి:-** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బీఆర్ఎస్ - బీజేపీలను ఓడించామని, ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే రోడ్డెక్కి ప్రజల తరపున ప్రభుత్వంతో పోరాడుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వందేళ్ల చరిత్ర ఉన్న సీపీఐ ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పని చేస్తోందని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం సీపీఐ జిల్లా మూడవ మహాసభలు ప్రారంభం అయ్యాయి. కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బాలనరసింహ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని గచ్చుబావి నుంచి సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ అసెంబ్లీలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం తప్ప, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎర్రజెండా పార్టీ నుంచి ఎన్నికైన ఏకైక ఎమ్మెల్యేను అయిన తాను రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గళమెత్తుతున్నానని చెప్పారు. దోపిడీదారులకు ఎర్రజెండా అంటే భయమని, ఎర్రజెండాకు ఎదురులేదని, కార్మికులకు 8 గంటల పని దినాలను సాధించి దోపిడీని అంతం చేయడంలో ఎర్రజెండా ప్రముఖ భూమిక పోషించిందన్నారు. దేశంలోని కమ్యూనిస్టులందరూ ఒక్కటైన రోజు ఎర్రకోటపై ఎర్రజెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ కాకుండా జన్‌కీ బాత్ చేయాలని సూచించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థల ఆస్తులు పెరిగాయని పేదలు మరింత పేదలుగా మిగిలారన్నారు. ఈజీఎస్ పథకంలో మోదీ ప్రభుత్వం కోతలు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాటలు అందరినీ ఉర్రూతలూగించాయి. బహిరంగ సభకు నాయకులు వెంకటయ్య, ఆనంద్, ఫయాజ్, కేశవులు, నరసింహ, ఏసయ్య, విజేయుడు, సీహెచ్.శ్రీనివాసులు, చంద్రమౌళి, భరత్, శ్రీనివాసులు, పి. పరశురాములు, ధారదాసు పాల్గొన్నారు.

## రణభేరి సభకు తరలివెళ్లిన నేరేడుచర్ల ఆర్యవైశ్యులు



**నేరేడుచర్ల ఆగస్టు 03 నవభూమిప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన వైశ్య రాజకీయ రణభేరి సభకు నేరేడుచర్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు తరలి వెళ్లారు, రణభేరి సభకు తరలి వెళ్లిన వారిలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, జూలూరి అశోక్, యాదా ఎల్లయ్య, గజవెల్లి వెంకటేశ్వర్లు, గుంటూరు శీను,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గోళ్ల సుధాకర్, పోలిశెట్టి అశోక్, చెరుకు రాము, నోముల రామారావు, తాటికొండ జగదీష్, చందా కిషన్, తాటికొండ రవి, కందిబండ సురేష్, కన్న గుండ్ల శ్రీనివాస్, వజ్రపు వెంకటేశ్వర్లు, ఆతుకూరి సత్యనారాయణ, ఎలికంటి వెంకన్న, చింత అనిల్, తదితరులు ఉన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహణ



**నేరేడుచర్ల ఆగస్టు 03 నవభూమిప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ బట్టు మధు పాల్గొని, స్నేహితుడి విలువను వివరించారు. "నిజమైన స్నేహితుడు జీవితం లో కలగడం ఓ అదృష్టం. స్నేహం అనేది అపురూపమైన బంధం. ఇది మన జీవన ప్రయాణాన్ని ఆనందంగా మారుస్తుంది" అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్, కోశాధికారి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, చిలకరాజు శ్రీను, బాలేనా సైదులు, తక్కెళ్ల నాగార్జున, రాపోలు నవీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహానికి అంకితమవుతూ హర్షాతిరేకాల మధ్య ముగిసింది.

## బీసీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మాణం చేపట్టాలి

### అద్దె భవనంలో ఉంటున్న విద్యార్థులు

### తక్షణమే అధికారులు స్పందించాలి

### జిల్లా ఉపాధ్యక్షులు పంకిడి శ్రావణ్



**మహాముత్తారం ఆగస్టు 3 నవభూమి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహాముత్తారం మండలంలోని బీసీ బాయ్స్ హాస్టల్ ను సందర్శించారు. హాస్టల్ లో విద్యార్థులతో భోజనం చేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పంకిడి శ్రావణ్ మాట్లాడుతూ.. మండలంలోని బీసీ బాయ్స్ ఫ్రీ మెట్రిక్ హాస్టల్ లో విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా సొంత భవనం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సొంత భవనం లేని కారణంగా విద్యార్థులకు బెడ్స్, పరుపులు సరి అయిన కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. హాస్టల్ లో విద్యార్థులు మొత్తం 35 మంది ఉంటున్నారని తెలిపారు. వెంటనే హాస్టల్ భవన నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. భవన నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రిని పలుమార్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఎలాంటి ఉపయోగం లేదని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. తక్షణమే మంత్రి స్పందించాలని వారు కోరారు. తక్షణమే హాస్టల్ విద్యార్థులకు సొంత భవనం నిర్మించాలని కోరారు. లేని యెడల హాస్టల్ విద్యార్థులతో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దినకర్మలో పాల్గొన్న నిమ్మగూడెం యూత్

**మహాముత్తారం ఆగస్టు 3 నవభూమి:** మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన బొప్పారం పోచయ్య ఇటీవల మరణించగా వారి దినకర్మలో నిమ్మగూడెం యూత్ సభ్యులు పాల్గొన్నారు. వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల రైస్ బ్యాగ్ అందించారు. ఈ కార్యక్రమంలో రాజారాం, రాజేష్, చందు, మహేష్, సాయికుమార్, ఉదయ్ సింగ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దత్తాత్రేయస్వామి సన్నిధిలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు



**కాటారం,ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆదివారం రోజున కాటారం మండలం లోని ధన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి శ్రీధర్ బాబు కుమారుడు అనిరుద్ జన్మదినాన్ని పురస్కరించు కొని స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు.అనిరుద్ ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని,నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా దత్తాత్రేయ స్వామి వారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు,కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంగోతు సుగుణ, కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మహిళా మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,నియోజక.వర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి,మంత్రి కుమారుడు అనిరుధ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీ రిజర్వేషన్లు అమలు ధర్నాకై ఓబీసీ నాయకులకు టీపీసీసీ పిలుపు

### రాష్ట్ర ఓబిసి కో ఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 03** :రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి ఆదేశాల మేరకు..ఢిల్లీ జంతర్ మంతర్:నేడు ఉదయం 8:00 గంటలకు చర్ల పల్లి నుండి డిల్లీకి ప్రత్యేక రైలు. ఆగస్టు 06 న తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,ఢిల్లీలో జంతర్ మంతర్ వద్దా జరిగే బారి ధర్నాకై హాజరు కావాల్సిందిగా రాష్ట్ర ఓబీసీ నాయకులకు టీపీసీసీ పిలుపు నిచ్చింది.05 తారీఖున పార్లమెంట్లో వాయిదా తీర్మానం,7 వ తారీఖున రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పణ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ ధర్నా కార్యక్రమానికి ఓబీసీ వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్,కారుపోతుల శ్రీనివాస్,మగ్రం రవీందర్,కూస భాస్కర్,బొమ్మగాని భాస్కర్ గౌడ్, దేశగాని నాగరాజు, ఎం సుధాకర్, పులి అశోక్, బొమ్మగాని విక్రమ్ హాజరు కానున్నారు.

## ఒక్క నిజమైన స్నేహితుడు..వంద మందితో సమానం

### గారెపల్లిలో కిట్టి పార్టీ మహిళల ఫ్రెండ్ షిప్ డే వేడుకలు





**కాటారం,ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి లో ఆదివారం రోజున సాయంత్రం కిట్టి పార్టీ మహిళల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా కిట్టి పార్టీ సభ్యులందరూ ఒకచోట చేరి ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్ లు కట్టుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సభ్యులందరూ కలిసి కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కిట్టి పార్టీ మహిళలు మాట్లాడుతూ ఒక్క నిజమైన స్నేహితుడు ఉంటే వంద మందితో సమానం అని అన్నారు.మన జీవితంలో తల్లి దండ్రులు,సోదర సోదరీమణులు,బంధువులు అన్నీ దేవుడు మనకు వరంగా ఇచ్చిన బంధాలు అని,అయితే ఈ ప్రపంచంలో మనమే ఏర్పరుచు కునే ఒకే ఒక అపూర్వమైన బంధం స్నేహ బంధం అని అన్నారు.ఇది హృదయాలతో కలిసిన అనుబంధం అని,ఎలాంటి లాభ నష్టాలను,కులాల ను,భాషను తాత్కాలికంగా గమనించదు అని పేర్కొన్నారు.నిజమైన స్నేహితుడు ఒకవేళ మన జీవితంలో ఉంటే చాలు ప్రతి కష్టం ఓ అవకాశం అవుతుందన్నారు.ప్రతి బాధ ఓ బలంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాధిత కుటుంబానికి అండగా అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 03:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం విస్నూరు గ్రామంలో కన్న గట్టయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించగా,బాధిత కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం పరామర్శించి,ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పి బియ్యం,కూరగాయలు, నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్ లు అందజేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాత ఇరుకుల్ల మహేష్ కు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒగ్రె కుమారస్వామి,మృతుడి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో రోగ నిరోధకశక్తి పెరుగుతుంది

**ఆసిఫాబాద్ నవభూమి:-** తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని, తల్లిపాలతో పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ పెంటుబాయి అన్నారు. తల్లిపాల వారోత్సవా ల్లో భాగంగా శనివారం న్యూరాజంపేటలోని అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపా లు తాగడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి ఎక్కువ గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కీర్తి, అంగన్‌వాడీ టీచర్ వనిత, సునీత పాల్గొన్నారు.ముర్రుపాలతో బిడ్డకు సురక్షగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె కళావతి తెలిపారు. శనివారం కొండపల్లిలో ఏర్పా టు చేసిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ముర్రుపాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మమత, పద్మ, రాజేశ్వరి సంతోషి, సుజాత, తారా తదితరులు పాల్గొన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించడం శ్రేయస్కరమని జైనూర్ ఐసీడీఎస్ సీడీపీవో ఇందిర అన్నారు. మండలంలోని గౌరి అంగన్ వాడీ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని మా ట్లాడారు. అంగన్‌వాడీలు బి విమల, సురేఖ, సూపర్ వైజర్ సోంబాయి తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ రేషన్‌కార్డులు అందించాలి

**రెబ్బెన నవభూమి:-** అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం రేషన్‌కార్డులు అందించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి పేర్కొన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలో, రెబ్బెన రైతు వేదికలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి కొత్తగా మంజూరైన రేషన్‌కార్డు లను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అమా యక ప్రజలకు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకో వడం తెలియక అనేక మంది నిరుపేదలు నేటికీ దరఖాస్తులు చేసుకోలేదన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్‌కా ర్డులు అందించేలా అధికారులు చూడాలన్నారు. కొత్తగా రేషన్‌కార్డులు పొందిన లబ్ధిదారులకు వచ్చే నెల నుంచి బియ్యం అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సంక్షేమ పథకా నికి రేషన్‌కార్డులు తప్పనిసరని ప్రజలు సద్వినియో గం చేసుకోవాలన్నా రు. అనంతరం అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ వాంకిడి మండలంలో మొత్తం 1,892 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. కార్డులు రానివారు ఆందోళన చేందవద్దని దరఖా స్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని దీమా కల్పించారు. ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం అందిం స్తోందని ప్రజలు సన్న బియ్యంను విక్రయించకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హులైన వారు



దరఖాస్తు చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ జాబిరే పెంట య్య, తహసీల్దార్ కవిత, డీటీ రాంలాల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి రేషన్ కార్డులను లబ్ధిదారు లు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కల్టెర్ డేవిడ్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను శనివారం పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 508 నూతనకార్డులు మంజూరుకాగా, 390 మందికి మార్పులు, చేర్పులు చేశామని తెలిపారు. కార్డుల ద్వారా అర్హులైన వారందరికి సన్న బియ్యం అందజే స్తామన్నారు. రేషన్ బియ్యం అమ్మితే చర్యలు తప్పవ ని హెచ్చరించారు. గ్రామాల్లో పని చేస్తున్న రేషన్ సేల్స్‌మెన్, డీలర్లు, లబ్ధిదారులకు నిర్ణీత గడువులోగా సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్యాంనాయక్ మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజాసమస్యలు పరిష్కారమ వుతాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు ఎరగని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు. కార్డులు మంజూరు అయిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్య క్రమంలో ఆర్డీవో లోకేశ్వర్, డీఎఫ్‌వో జాదేవ్, తహసీ ల్దార్ శ్రీనివాస్, డీటీ వంశీకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యానికి 'బంధం' వద్దు

**వనపర్తి నవభూమి:-** బాల్యానికి మూడు ముళ్ల బంధం వద్దని, బాల్య వివాహం చేసి వారి భవిష్యత్తును నాశనం చేయొద్దని అధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయినా వనపర్తి జిల్లాలో అక్కడకక్కడ బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా ఫలితం ఉండటం లేదు. నిరక్షరాస్యత, ఆర్థిక వెనుకబాటు, ఆడపిల్లలపై అభద్రతా భావం, పేదరికం, సామాజిక పరిస్థితులు అందుకు కారణం అవుతున్నాయి.4 ఏళ్లలో 165 వివాహాల అడ్డగింత బాల్య వివాహాల నియంత్రణకు మహిళా శిశు సంక్షేమ శాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురుషుడి వివాహం వయస్సు 21, స్త్రీల వివాహ వయస్సు 18 ఏళ్లు తప్పనిసరిగా నిర్ణయించింది. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందగానే జిల్లా బాలల సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో అధికారులు అక్కడికి చేరుకొని అడ్డుకుంటున్నారు. వివాహాన్ని నిలిపివేసి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. బాల్య వివాహం చేసినా, అందుకు ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని చెప్తున్నారు. ఇలా గత 4 ఏళ్లలో వనపర్తి జిల్లా వ్యాప్తంగా 165 వివాహాలను అడ్డుకున్నారు. 2022లో 43, 2023లో 37, 2024లో 55, 2025లో 30 బాల్య వివాహాలను అడ్డుకున్నారు. బాధ్యులపై 50 కేసులు నమోదు చేశారు.అవగాహన కార్యక్రమాలు వనపర్తి జిల్లాల్లో 15 మండలాల పరిధిలో 255 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్న కొన్ని గ్రామాలను అధికారులు గుర్తించారు. వాటిని ప్రత్యేక హబ్‌లుగా గుర్తించి బాల్య వివాహాలు, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో బాల్యవివాహ రహిత గ్రామాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నారు. ప్రతీ నెల పాఠశాలల్లో పరిశీలించి, సుదీర్ఘకాలంగా హాజరు కాని బాలికలను గుర్తించి, జాబితా రూపొందిస్తారు. ఆ జాబితాను అంగన్‌వాడీ టీచర్ జిల్లా బాలల సంరక్షణ యూనిట్‌కు పంపిస్తున్నారు. వారు ఆ బాలికల ఇళ్లకు వెళ్లి విచారణ నిర్వహిస్తున్నారు. బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే అనర్థాలు, చదువు ప్రాధాన్యంపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. బాలికలను పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. జిల్లాలోని పాన్‌గాల్, వనపర్తి, ఘనపూర్, కొత్తకోట మండలాల్లో బాల్య వివాహాలను అడ్డుకొని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతీ మంగళ, బుధ వారాల్లో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు తెలిపారు.




## జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్‌ను సన్మానించిన దళిత నాయకులు



**భూపాలపల్లి/మహాముత్తారం ఆగస్టు03 నవభూమి:** ఇటీవల భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించబడిన అడ్వకేట్ బొట్ల సుధాకర్ ను ఆయన స్వగృహం రేగొండ నందు దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దళిత జాతిలో పుట్టిన బొట్ల సుధాకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించబడటం హర్షించదగిన విషయం అని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందించే విషయంలో ముందు వరసలో ఉంటూ,భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ ఆరకొండ రాజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మైస రమేష్ మాదిగ, నాయకులు శ్రీపతి దినేష్, గజ్జల రామకృష్ణ, మోరే రఘు, మునగాల అంకుశం, మైస బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్‌దారులకు కష్టాలు



**భువనగిరి నవభూమి:-** సామాజిక భద్రతా పింఛన్‌దారులను ఫేస్ రికగ్నైజేషన్ కష్టాలు వేధిస్తున్నాయి. ఇన్నాళ్లు వేలిముద్రల ద్వారా తీసుకున్న పింఛన్‌కు ఇక నుంచి ముఖ ఆధారిత హాజరు అమలు చేస్తుండడంతో తిప్పలు తప్పడంలేదు. సాంకేతిక సమస్యలు ఓ వైపు, నెట్‌వర్క్ లేక మరోవైపు పంచాయతీ కార్యదర్శులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల ఆసరా పింఛన్ అందిస్తోంది. అయితే వేలి ముద్రల ద్వారా ఆసరా పింఛన్ పొందుతున్న వారు నూతనంగా ఈ నెల నుంచి ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సి ఉంటుంది. వృద్ధులకు సరిగా నమో దుకాకపోవడంతో తంటాలు పడుతున్నారు.గంటల తరబడి నిరీక్షణ భువనగిరి మండలంలోని 34 గ్రామపంచాయతీల పరిధిలో 6,382 వివిధ రకాల సామాజి క భద్రతా పింఛన్‌దారులు ఉన్నారు. మూడు గ్రామాలకు ఒకరు చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుంది. మూడు గ్రామాల్లో షెడ్యూల్ ప్రకా రం పింఛన్‌దారుల ముఖ ఆధారిత హాజరు సేకరించేందుకు ఉదయం 9.30గంటలకు గ్రామపంచాయతీకి చేరుకుంటున్నారు. సాంకేతిక కారణాలతో వృద్ధుల హాజరు నమోదు కావడంలేదు. ఒక్కొక్కరికి 10 నుంచి 15సార్లు తీసుకోవాల్సి ఉండగా, దాదాపు 40 నిమిషాల సమయం కేటాయించాల్సి వస్తోంది. దీంతో వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్య కూడా ఉండడంతో ఇబ్బందులు తప్పడంలేదని పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. తమకు పాత విధానం ద్వారానే వేలి ముద్రలు తీసుకుని పింఛన్లు అందజేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసను వివరణకోరగా డీఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# 'ఉపాధి' చదువులు

**బెజ్జూరు, నవభూమి:-** పాఠశాల స్థాయిలో వృత్తివిద్య కోర్సులను మరింతగా అందుబాటులోకి తీసుకరావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకు విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల లభ్యత, వృత్తివిద్యా కోర్సుల అధ్యయనానికి సామగ్రి అమర్చేందుకు తగిన వసతులు ఉన్న పాఠశాలలను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా 241 ఎంపిక చేసింది. ఇందులో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 11 పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలోని ఆసిఫాబాద్, చింతలమానేపల్లి, జైనూరు, కాగజ్‌నగర్, కెరమెరి, కౌటాల, పెంచికలపేట, రెబ్బెన, వాంకిడి పాఠశాలలను ఎంపిక చేశారు.19 రకాల వృత్తి కోర్సులు..మొత్తం 19 రకాల వృత్తివిద్య కోర్సులు అందుబాటులో ఉంచి పదో తరగతి వరకు ఉన్న పాఠశాలలకు వాటిలో రెండు కోర్సులను ఎంచుకోవాలని ప్రభుత్వం సూచించింది. పదోతరగతి పూర్తయిన తర్వాత స్వయం ఉపాధి కల్పించే జనాదరణ పొందిన కోర్సులు అందిస్తారు. ఇందుకు అర్హతలున్న బోధకులను నియమిస్తారు. విద్యార్థుల ఆసక్తి మేరకు అదే ఆవాసంలో లేదా సమీప పట్టణంలో మంచి ఆదరణ కలిగిన రెండు కోర్సులను ఎంచుకొని తమకు సమాచారం అందిస్తే అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుంది. పదో తరగతి కీలకం కావడంతో రెగ్యూలర్ తరగతుల బోధనకు అంతరాయం కలగకుండా అదనపు సమయంలో వృత్తివిద్య కోర్సులు నేర్పిస్తారు. పాఠశాల బోధనతో పాటు ప్రాక్టికల్ తరగతులు నిర్వహిస్తారు. వ్యవసాయానికి సంబంధించిన కోర్సుల్లో క్షేత్ర సందర్శన కూడా ఉంటుంది. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా కోర్సులను ఎంపిక చేసుకునే బాధ్యత ఆయా పాఠశాలల ఉపాధ్యాయులదే. పదో తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో రెండు దశల్లో వృత్తివిద్య బోధిస్తారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు లెవల్-1పేరిట ఏదైనా కోర్సు నేర్చుకోవాలని మానసికంగా సిద్ధం చేస్తారు. రెండో దశలో విద్యార్థులు కిందటి తరగతిలో పేర్కొన్న కోర్సుకు తగిన శిక్షణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారు. పదో తరగతి వార్షిక పరీక్షలు ముగిసే నాటికి విద్యార్థులు నేర్చుకున్న అంశంలో పట్టు సాధించేలా శిక్షణ ఇస్తారు. మిగతా రెండు దశలను ఇంటర్ వరకు ఉన్న విద్యా సంస్థల్లో అమలు చేస్తారు.నైపుణ్యాలు లేక....నైపుణ్యాలు లేకపోవడంతో ఎంతో మంది గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ పట్టభద్రులు నేడు ఉపాధికి నోచుకోలేకపోతున్నారు. అలాగని మార్కెట్‌లో అవకాశాలు లేవని కాదు. కావల్సిందల్లా వాటిని ఒడిసిపట్టుకునేందుకు కావాల్సిన నైపుణ్యాలే అని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. చదువుతో పాటు భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా స్కిల్స్ నేర్చుకుంటున్న వారిని గ్లోబల్ కంపెనీలు వెతికి మరీ పట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రపంచ వ్యాప్త డిమాండ్‌కు తగ్గట్టుగా వృత్తివిద్య కోర్సులను బోధిస్తుంది. విద్యార్థులకు పదో తరగతితో పాటు వృత్తివిద్యను నేర్పిస్తే చదువు పూర్తయిన తర్వాత స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశముంటుంది. ఈ ఆలోచనతోనే పదేళ్ల క్రితం ఆదర్శ పాఠశాలల్లో వృత్తివిద్య కోర్సులు ప్రవేశ పెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం వీటిని కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, పీఎం శ్రీ పాఠశాలలకూ విస్తరిస్తోంది. ఒక్కో బడిలో రెండేసి కోర్సులు ప్రవేశపెడుతున్నారు.పలు అవకాశాలు....ఇంటర్ ఒకేషనల్ కోర్సుగాని, ఐటీఐ పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్య అభ్యసించేందుకు విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయి. ఒకేషనల్ వారు జనరల్ విద్యార్థులతో సమానంగా బీఏ, బీకాం, డిగ్రీల్లో ప్రవేశాలు పొందవచ్చు. బ్రిడ్జీ కోర్సుతో బీఎస్సీ డిగ్రీ చేయవచ్చు. ఇంటర్ ఒకేషనల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ఉత్తీర్ణులైనవారు నేరుగా పాలిటెక్నిక్ రెండో సంవత్సరంలో చేరే అవకాశం ఉంటుంది. రెండేళ్ల ఒకేషనల్ పూర్తి చేసిన వారు బ్రిడ్జీ కోర్సుతో నేరుగా ఎప్‌సెట్‌కు కూడా హాజరుకావచ్చు.కొత్త కోర్సులు ఇవే..అగ్రికల్చర్ టెక్నాల బ్యూటీషియన్ ఎలక్ట్రికల్ వైరింగ్ ఐటీ టెక్నాల హెూమ్ ఫర్నీచర్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ప్లంబింగ్, స్పోర్ట్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్ అండ్ ఇన్సూరెన్స్ ఎలక్ట్రానిక్స్, అండ్ హార్డ్‌వేర్ ఫుడ్ ప్రాసెసింగ్ హెల్త్ కేర్ టూరిజం అండ్ హాస్పిటాల ఆటోమోటివ్ రిటైల్ మార్కెటింగ్ జీవితంలో స్థిరపడవచ్చు...:ఉప్పులేటి శ్రీనివాస్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పాఠశాలల్లో ప్రారంభించిన వృత్తివిద్య కోర్సుల్లో చేరి విద్యనభ్యసించిన వారు వృత్తివిద్య ద్వారా జీవితంలో స్థిరపడవచ్చు. సులభంగా వృత్తివిద్యను చదవడం ద్వారా భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రాబోయే రోజుల్లో వృత్తివిద్యకు మంచి ప్రాధాన్యం ఉంటుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

